# ప్రియబాంధవి



సరయూనది ఒడ్డున ఎత్తయిన పర్వతం, దానిమీద ఉన్న దేవాలయం చాల దూరంనుంచే అందరికీ స్పష్టంగా కనిపిస్తాయి. ఆ కొండ పక్కన ఉన్న లోయలో ఒక రైలు మార్గం మెలికలు తిరుగుతున్నది. అర్ధరాత్రి ఆ దేవాలయంలో పూజారి మోగించిన ఘంటం ఆ మార్గాన వెళ్ళే రైలు ప్రయాణీకులకు ఉన్నదిగా విని పిస్తుంది. నిద్రపట్టక కిటికీలోనుంచి బయటకి చూసే ప్రయాణీకులు చాలామంది ఆ దేవాలయానికి నమస్కారం చేస్తూ ఉంటారు. ఆ దేవాలయంలో ఏ దేవత ఉందో వారికి తెలియదు. భక్తి ప్రపత్తులతో చేతులు జోడించి, కళ్ళు మూసుకొని, తలవంచి, ప్రయాణం సుఖరంగా సాగించుమని కోరుతూ తన్మయులై నమస్కరిస్తారు.

1952 వ సంవత్సరం మేనెల మొదటి వారంలో ఒక రోజున నేను అయోధ్యకి వెళ్ళడం తటస్థించింది. ఆ పూజారి దేవాలయాన్ని గురించి, ఆ దేవిని గురించి ఒక కథ నాకు వినిపించాడు. ఆ కథ నేను ఎప్పుడో, ఎక్కడో విన్నట్లు తోచింది. ఆలోచిస్తూ కూర్చుని తదేక ధ్యానంతో వింటున్నాను.

క్రమంగా సూర్యుడు పశ్చిమాన కొండ చాటున అస్తమించగానే వాలుగు పక్కలా

చీకట్లు కమ్మడం మొదలయింది. ఆ చీకట్లో ఎదురుగా ఉన్న వస్తువులు కూడా కనపడడం లేదు. కథ చెబుతున్న పూజారి గొంతుమాత్రం అస్పష్టంగా వినిపిస్తున్నది.

ఆతను చెప్పిన కథ ఈ విధంగా నడిచింది:

• • •

నేను అప్పుడు పాట్నాలో చదువుతూ ఉండే వాణ్ణి. ఒకనాడు డెహ్రాడూన్ ఎక్స్‌ప్రెస్‌లో ఎక్కి కలకత్తా చేరుకుందామని తొందరగా బయలుదేరాను. కాలేజినుండి వస్తూనే వ్యవధి లేక సరాసరి స్టేషనుకు పోయి రైలెక్కాను. రైలు మరో స్టేషను దాటింది. చీకటి పడడం మొదలుపెట్టింది. రైల్లో అప్పుడే దీపాలు వెలిగాయి. ముఖం, చేతులు కడుక్కుందామని వెళ్ళాను. రైలు ఏదో స్టేషన్ దగ్గర కొంచెంసేపు ఆగి మళ్ళీ పరుగు మొదలు పెట్టింది. నేను ముఖం కడుక్కొని, రుమాలుతో తుడుచుకుంటూ నా బెర్తు దగ్గరికి వచ్చాను. ఒక్కసారి గతుక్కుమన్నాను. ఎదురుగా ఉన్న బెర్తులో ఒకామె కూర్చుని ఉంది. పద్దెనిమిది, పంధొమ్మిదేళ్ళ యౌవనంలో ఉన్న ఆమె ముఖంలో నాకు మొదట కనిపించినవి రెండు ప్రకాశవంతమైన కన్నులు. ఆ కళ్ళలో నీలి నీడలు. లేనెరంగు ముఖమల్ జుత్తు. పొడుగాటి జడ. ఆపైన, వదులైన బొగడపూల పేరెండ. ఆమె పాలబుగ్గలలో లైటు కాంతి ప్రస్ఫుటంగా ప్రతిఫలిస్తున్నది. సన్నని మెడ, నున్నటి భుజాలపై కదులుతూ ఎత్తయిన వక్షఃస్థలంమీద నీడగా పడుతున్నది. అంత అందం ఒక్కచోట నేనెప్పుడూ చూడలేదు. ఆమె కూడా నన్ను చూసి కొంచెం కంగారు పడింది.

"భయపడకండి. నేనేం దొంగను కాను. నావల్ల మీకే ఇబ్బందీ ఉండదు" అన్నాను.

ఆమె తొట్రుపాటుతో "అబ్బే. లేదండీ! థాంక్స్! పెట్టె ఖాళీగా ఉందని ఎక్కాను. మీరున్నారనుకోలేదు" అంటూ చిన్నగా నవ్వింది.

ఆహా! ఏమి కంఠస్వరం! అది కంఠస్వరమా, హృదయం లోతులనుండి పెకలించిన తంత్రీ నిస్వనమా! ఆమె మృదుమధుర కంఠధ్వని ఒక మంజుల సుధారస జలతరంగిణి!

నేను నిశ్చేష్టుడినైనాను. క్షణకాలం శరీరం తేలిక పడింది.

* * * *

రైలు శరవేగంతో పోతున్నది. ఆ కంపార్టుమెంటులో ఆమె, నేను మాత్రమే. మౌనంగా ఉన్నాము. బయట మసకగా ఉన్న ప్రకృతి ఆరాటంగా, సుడులు సుడులుగా తిరిగి పరుగెత్తి పోతున్నది.

రైలు కిటికీలోనుంచి బయటకు చూస్తున్న నా ఆలోచనలు ఏవేవో మధురానుభూతులను వెంటాడుతున్నాయి. సౌందర్యసీమలో కాపురమున్న అమలమూర్తి, మా నాన్నగారి స్నేహితుని కుమార్తె—నా కన్నులముందు ఈమె

ఈ మమత మనుషులలో ఎలా పెరుగుతుందో ఊహించలేము. కారణం ఉండవచ్చు; ఉండకపోవచ్చు మనిషి తెలియకపోయినా మమత పెరుగుతుంది. కొందరిని చూస్తే చాలు—జన్మజన్మల అనుబంధమేదో ఉందన్న నమ్మకం కలుగుతుంది జీవితం సఫలమైనట్లూ అనిపిస్తుంది.

రూపంతో సాక్షాత్కరించింది. అర్జెంటుగా రమ్మని నాన్నగారిచ్చిన టెలిగ్రాం చూసి బయలుదేరిన నేను, నన్ను పెళ్ళి చేసుకొనేందుకు ఆమె అంగీకరించిందని విని గర్వంతో పొంగిపోయాను. సంతోషంతో లోకమే మరిచిపోయాను. ఏవేవో భావాలు ముమ్మరంగా వచ్చి మూగుతున్నాయి.

అలా ఎంతసేపు ఉన్నానో నాకే తెలియదు.

"ఏమండీ! చూడండీ! మిమ్మల్నే! ఏమిటి అలా ఉన్నారు? కొంచెం ఆ ఇంగ్లీషు నవల ఇలా ఇస్తారూ? చూసి ఇచ్చేస్తాను."

ఒక్కసారి త్రుళ్ళిపడ్డాను.

"ఆఁ! ఆఁ! అలాగే." కంగారులో నోరు పెగలక పుస్తకం ఆమె చేతికి ఇచ్చి "క్షమించండి. పరాకుగా ఉన్నాను. అర్జెంటుగా మా నాన్నగారు నా పెళ్ళి విషయమై రమ్మని వ్రాశారు. ఏదో ఆ సంతోషంలో...."

ఆమె కిలకిలా నవ్వింది. "ఓ. అయామ్ సారీ. మిమ్మల్ని డిస్టర్బ్ చేశాను" అంది.

"అబ్బే. లేదు, లేదు. నేనే...... ......" నా ఆత్రుత ఆమెకు అర్థమయింది. మళ్ళీ నవ్వుతూ పుస్తకం తెరిచి "నాకు మామ్ నవలలంటే చాల ఇష్టం. రచనలో అద్వితీయమైన పోకడ ఉంటుంది" అన్నది.

నా అనపేక్షత, అన్యమనస్కత చూసి ఆమెకు ధైర్యం వచ్చినట్లుంది.

నేను కూడ ఆమెను కొంచెం సుళువుగా ఉంచ నిదామని "అవునవును. కరెక్ట్. నాకూ అవే ఇష్టం. ఆఁ! చూడండి, మీ పేరు?" అన్నాను.

"అనసూయ!"

"అనూయా?" అని నవ్వాను.

ఆమె నవ్వింది.

"కాదండీ. అనసూయ." తియ్యగా పలికింది.

"నా పేరు శేఖరం లెండి" అన్నాను.

"ఏం ఖరమండీ?" అంటూ ఆమె గట్టిగా నవ్వేసింది.

నేను కూడా గొల్లుమని నవ్వాను.

కొంతసేపు మా సంభాషణ అలా సాగింది. మరీ అసంగతంగా ఉంటుందేమో అని ఆమె ఎవరో, ఎక్కడకు వెళ్ళుతున్నదో నేను అడగలేదు. ఆమె చెప్పనూ లేదు.

అసభ్యంగా ప్రవర్తించి ఆ స్నేహమయితో హాయిగా చేసే ప్రయాణానికి అంతరాయం కలిగించదలుచుకోలేదు. అనవసరంగా సంభాషణ పొడిగించి ఆమెను మరీ విసిగించడం మంచిది కాదని ఊరుకొన్నాను.

రైలు మరో చిన్న స్టేషనుదగ్గర ఆగింది. బయట చీకటిగా ఉంది. "సీతా నగర్" అని రైల్వే కళాసీ దీర్ఘంతీస్తూ అరుస్తున్నాడు.

ఆమె కిటికీ అద్దం పైకెత్తి చూసి మళ్ళీ దించి కూర్చుని పుస్తకం తెరిచింది.

నా దృష్టి కిటికీ అద్దం గుండా దూరాన ఉన్న చిన్న దీపాలమీదికి, నల్లగా ఎత్తుగా కనిపించే కొండలమీద నీలాకాశంలో మెరిసే చుక్కలమీదికి పోయింది. మళ్ళీ మధుర భావాలు రాసాగాయి. దూరంగా నా ఊహాసుందరి అమృత గానం వినిపించింది. సరిగ్గా ఈమె కంఠస్వరమే! నేను వింటున్నది అమర గానమా! లేక అమృత పానమా నేను ఆస్వాదిస్తున్నది!

వినీ వినిపించని ఆమె మృదుస్వరం అందని లోతులు మొదలుకొని ఆకాశపు టంచులదాకా చేతులు సాచుకొని, చుట్టూ విస్తరించి, క్రమంగా ప్రకృతి అంతా నిండిపోయింది.

పెట్టెలో పుస్తకం చదువుతున్న ఆమె లేత పెదవులు మెల్లగా కదులుతున్నాయి. ఆ వినిపించిన పాట ఈమె పాడుతున్నదా? అనిపించింది.

మధ్యలో ఆగి ఆమె తల పైకెత్తి చూసింది. నేనామెను పరికించి చూడటం గమనించి మళ్ళీ సిగ్గుతో ముఖం దించుకొంది.

"మీరు బాగా చదువుకున్నట్టున్నారు. ఇంకా నామీద నమ్మకం లేదా? ఎందుకలా కంగారు పడతారు?" అన్నాను.

"లేదండీ. మీ భావన నాకర్థమయింది. ఏ సంకోచమూ లేని మీ ఆప్యాయత నన్ను ముగ్ధురాలిని చేస్తున్నది. కపటంలేని స్నేహానికి నేను కరిగిపోతాను. మీదగ్గర నాకేమీ భయంలేదు. మీలాంటి చదువూ, సంస్కారమూ ఉన్నవారితోడు దొరకటం, ఈ రాత్రి ఒంటరి ప్రయాణంలో, నా అదృష్టం."


"మిమ్మల్ని నేను మనఃపూర్తిగా అభినందిస్తున్నాను. నన్ను సరిగా అర్థం చేసుకున్నారు. మీ అందచందాలు, గుణగణాలు నన్ను ముగ్ధుణ్ణి చేశాయి. మిమ్మల్ని భార్యగా స్వీకరించినవారు గొప్ప అదృష్టవంతులు."

ఆమె బుగ్గలు సిగ్గుతో ఎర్రబడ్డాయి. "థాంక్స్! నేను భర్తగా అంగీకరించినవారిని ఇంకా చూడలేదు. కాని వారిని గురించి విన్నాను. వారినందరూ ఇలాగే అంటుంటారని మా నాన్నగారు చెప్పారు." ఆమె కొంచెం సిగ్గుపడింది. అందులో కొంచెం గర్వం కూడా లేక

సౌదారమణ్

అనన్య సామాన్య ప్రచారంగల తెలుగు వారపత్రిక
ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

# దాని ఆనందమైన భవిష్యత్తుకు



ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకుయొక్క రెక్కరింగ్
డిపాసిట్ విధానపు నిల్వ తప్పక తోడ్పడును...

కనీసం రూ. 5/- నుండి అనుసంగా దాని గుణములలో
రూ. 500/- వరకు డిపాసిట్లు పుచ్చుకొనబడును

ప్రతినెలా డిపాసిట్ చేయబడు మొత్తమైన

| | రూ. 5/- | రూ. 10/- | రూ. 50/- | రూ. 100/- | రూ. 500/- |
|---|---|---|---|---|---|
| | క్రింద చెల్లించబడు మొత్తము | | | | |
| 12 నెలలలో | రూ. 61.00 | రూ. [illegible] | రూ. [illegible] | రూ. [illegible] | రూ. 6,100 |
| 24 నెలలలో | ,, 124.50 | ,, 249 | ,, 1,245 | ,, [illegible] | ,, 12,450 |
| 36 నెలలలో | ,, 192.00 | ,, 384 | ,, 1,920 | ,, 3,840 | ,, 19,200 |
| 48 నెలలలో | ,, 262.00 | ,, 524 | ,, 2,620 | ,, 5,240 | ,, 26,200 |

పూర్తి వివరములు బ్యాంకు యొక్క ఏ శాఖ
కార్యాలయములోనూ దొరకును

## ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ లిమిటెడ్

ప్రధాన కార్యాలయము: 151, మౌంట్ రోడ్, మద్రాస్-2

ఎమ్. సిటి. ముత్తయ్యా — చేర్మన్
ఎస్. ఆర్. వి. అరసు — జనరల్ మానేజర్

IOB-B-5A

# ప్రియ బాంధవి

పోతేను!

"నేనిప్పుడు వారి ఇంటికే వెళ్ళుతున్నాను" అంది ఆమె చిరునవ్వుతో. మా సంభాషణకు అంతరాయం కలిగింది.

ఇంతలో రైలు ఏదో పెద్ద స్టేషనులో ఆగింది. బయట ప్లాట్‌ఫారమ్‌మీద హడావిడిగా టీ, పాలు, పళ్ళు అమ్ముతున్నారు.

ఆమె తల బయటికి పెట్టి రెండు యాపిల్ పళ్ళు కొని నాకు ఒకటి ఇచ్చింది.

నేను పండును చేత పుచ్చుకొని ఆనందంతో కరిగిపోయాను. ఆమె ఆప్యాయతకు విస్మితుడనయ్యాను. అలాగే వెనక్కు చేరబడి కళ్ళు మూశాను. జోలపాటకు తాళంవేసే రైలు కుదుపుతో నాకు నిద్దర పట్టింది.

కళ్ళు తెరిచి చూసేసరికి చాలాసేపయింది. ఆమె పూర్తిగా పుస్తకం చదవడంలో నిమగ్నురాలై ఉంది. రైలు జోరుగా పట్టాలను ఊగుతూ పోతున్నది.

కిటికీ అద్దంలో చూస్తుంటే చిమ్మ చీకటి, చుట్టూ చిమ్మచీకటి. రైలు పట్టాలు మాత్రమే కనిపిస్తున్నాయి.

అర్ధరాత్రి దాటింది. రైలు కుదుపుని అటూ ఇటూ ఊగిపోతున్నది.

ఆమెకేసి చూశాను. హఠాత్తుగా ఆమె భయంతో కెవ్వుమని కేక వేసి నామీద పడింది.

నా కళ్ళు చెదిరాయి. చెవులు హోరెత్తాయి. ఏదో బ్రహ్మాండమైన శబ్దం వినిపించింది. గొల్లుమని కేకలు. నాకు మతిపోతున్నది. స్మృతి తప్పి వెనక్కు వాలిపోయాను.

* * *

చిన్న చిన్న వెలుతురు చక్రాలు రంగు రంగులుగా ఎగురుతూ కళ్ళముందు వెలుతురు ముద్దలుగా, ప్రేతాల గొలుసులుగా కనిపిస్తున్నాయి. కళ్ళు తెరిచి చూసేసరికి మెల్లమెల్లగా తిరుగుతున్న చక్రాలు ఆగి పోయినట్లైనాయి. ఎదురుగా ఆమె నిల్చుని నవ్వుతూ చూస్తున్నది. ఎంత నిద్రపోయాను? నిద్దర్లోనే ఆమె ఇలా కల వచ్చిందా? ఆ కోలాహలం, చప్పుడు ఏమిటి? లేచి కూర్చుందామనుకున్నాను. కాని నా శరీరం బరువెక్కి పైకి లేవనంటోంది. ఏదో నన్ను అదిమి పట్టుకున్నట్లుంది. భయంతో ఆమెవైపు జాలిగా చూశాను. అరె! ఎదురుగా ఉన్నది ఆమె కాదు! ఆమె ఫోటో గోడకు తగిలించి ఉంది. నా తల బరువుగా ఉంది. కొంచెం పరీక్షగా చూశాను. మా అమ్మ! కళ్ళలో నీళ్ళు. నోట్లో చీరకొంగు పెట్టుకొని నన్ను చూసి ఏడుస్తున్నది. పక్కనే మా నాన్నగారు దైన్యంగా నావైపు చూస్తున్నారు. డాక్టరు! నావైపు పరీక్షగా చూస్తున్నారు. ఏమయిందో? నాకేమ

లుందని? డాక్టరు మా నాన్నగారిని, అమ్మను బయటకు తీసికొని వెళ్ళిపోతున్నారేమిటి?

"అమ్మా!!" అని పిలిచాను. అమ్మ పలక లేదు. నా గొంతు నాకే వినపడడం లేదు. ఏమైంది చెప్మా? "రైలేది? నే నెక్కడ ఉన్నాను? ఆమె ఏది? ఆ!" అని గట్టిగా అరిచాను. నా నుదుటిమీద చల్లగా మెత్తని చేయి పడింది. మీదకు చూశాను. నర్సు!

"కంగారు పడకండి. మరేమీ భయంలేదు. కొంచెం చిన్న దెబ్బలు తగిలాయి. అంతే" అని ధైర్యం చెబుతున్నది.

"ఏమైంది? రైల్లో ఆమె ఏదీ?" అన్నాను అతి కష్టంమీద, నీరసంగా.

"ఎవరు?" అంది. ఎదురుగా గోడమీద ఫోటోవైపు చూశాను.

"ఓ! ఆమెనా! పాపం! చనిపోయింది, రైలు ప్రమాదంలో."

నా కళ్ళు గిర్రున తిరిగాయి. నా చెవులు గింగురుమన్నాయి. శక్తికొలదీ పెద్ద కేక పెట్టాను: "డాక్టర్! డాక్టర్!" నాకు మరేమీ వినపడలేదు. కళ్ళు మూతలు పడ్డాయి.

* * *

మర్నాడు తెలివివచ్చింది. నర్సు చెప్పింది :

నే నెక్కిన రైలు ప్రమాదానికి లోనయిందిట. అర్ధరాత్రి ఎదురుగా వస్తున్న కాల్కాయిలుకు మా ఎక్స్‌ప్రెస్ ఢీకొంది. చాలా మంది చనిపోయారు. నేను మాత్రం కొన ఊపిరితో ఉన్నాను.

ఇది జరిగి అప్పుడే మూడు రోజులయింది. కబురు తెలిసి నాన్నగారు, అమ్మ కిందటి రోజే వచ్చారు. నాకు నిన్ననే తెలివి వచ్చింది.

రైల్లో నా పెట్టెలో ఉన్న ఆమె నామీద పడిఉంది. ఆమెను తప్పించి నన్ను జాగ్రత్తగా బయటకు తీశారు. ఆమె ఉండబట్టి నేను బతికిపోయాను! నిజంగా ఆ దెబ్బ నాకు తగలవలసిందే. రైలు కిటికీకి అడ్డంగా ఉన్న ఇనప ఊచ విరిగిన కొనవచ్చి ఆమె గొంతుకు పక్కగా గుచ్చుకొని కంఠంలోకి బలంగా దిగబడిపోయింది. వెంటనే ప్రాణాలు విడిచింది.

"అబ్బా!" బాధతో మూలిగాను. మళ్ళీ తెలివి తప్పింది.

* * *

మళ్ళీ సాయంకాలం తెలివివచ్చింది. మా నాన్నగారు, అమ్మ నాదగ్గర కూర్చుని దుఃఖం దిగమింగుకుని నాకు ధైర్యం చెబుతున్నారు. వాళ్ళు చెప్పినదాని సారాంశం ఇది:

చాలా చక్కగా ఉంటుందని అందరమూ గర్వపడుతున్న మా నాన్నగారి స్నేహితుని కుమార్తె ఆ రోజు పెళ్ళికి ఒప్పుకొని కాలేజి నుంచి ఇంటికి వస్తున్నది. ఆమెకు తల్లి లేదు.

నాన్నగారు ఆ రోజునే నాకు టెలిగ్రాం ఇచ్చారు నన్ను రమ్మని—మర్నాడే పిల్లను చూసేందుకు వద్దామని. కాని ఇంతలో విధి ఈ గతి కల్పించి విషం పూసింది. కబురు తెలిసి నాన్నగారు వచ్చేటప్పటికి నన్ను ఇక్కడికి తీసుకు వచ్చారు.

ఈ ఇల్లు నాన్నగారి స్నేహితుడిది. అంటే అనసూయ నాన్నగారి స్నేహితుడి కుమార్తె! నాకు కాబోయే భార్య! నాన్నగారి స్నేహితుడు కుమార్తెకోసం స్టేషనుకు వచ్చి, ఈ సంగతి విని, ప్రమాదం జరిగిన చోటికి మొదట వచ్చారు. మా ఊరు ఇంకా దూరమని నన్నిక్కడికి తీసుకువచ్చారు.

నా మెదడులో జ్ఞాపకాలు తిరిగిపోతున్నాయి. నాకు ఎదురుగా నల్లని కొండ. గుడి. చుట్టూ కారుచీకటి. పైన నక్షత్రాలు తప్ప మరేమీ కనిపించడంలేదు. ఆ చీకట్లో పూజారి చెబుతున్న కథ తప్ప మరేమీ వినపడడంలేదు. నా అలోచనతో నే నెక్కడ ఉన్నదీ కూడా పూర్తిగా మరిచిపోయాను.

* * *

ఎవరో కేకవేసి నన్ను తట్టి పిలుస్తున్నారు. ఒక్కసారి త్రుళ్ళిపడి చూశాను.

ఇద్దరు కట్టెలు కొట్టుకునేవాళ్ళు చేతిలో చిన్న లాంతరుతో ఎదురుగా నిలబడి ఆశ్చర్యంతో నన్ను చూస్తూ—"ఎవరు, బాబూ? మీదేఊరు? సాయంత్రంనుండి ఇక్కడే మెదలకుండా కూర్చున్నారు. ఇంకా కాసేపు ఉంటే ఈ కొండ చుట్టుపక్కల ఎవ్వరూ మసలరు. పదండి. మేము కట్టెలు కొట్టుకుని ఇళ్ళకు పోతున్నాము. మా ఊరిదాకా దిగబెడతాము. రండి" అన్నారు.

నా కథ అడ్డం తిరిగింది. నా కల భగ్నమయింది. నాకేమీ బోధపడలేదు. "మరి ఆ పూజారి ఏడీ? ఏమయ్యాడు?" అన్నాను.

"ఏ పూజారి, బాబూ?"

"అదే. ఆ ముసలాయన! ఎర్రటి గడ్డం, బట్టతలా....."

"ఆయనా, బాబూ? ఆయన చచ్చిపోయి పదేళ్ళయింది, బాబూ! ఈ గుడి ఆయనే కట్టించాడు. ఆయనగారి కూతురు ఈ కొండపక్కనే వెళ్తుంటే రైళ్ళు గుద్దుకొని చచ్చిపోయింది. అందుకని ఆమె పేరుపెట్టి ఈ గుడి కట్టించాడు. దీన్ని 'అనసూయమ్మ గుడి' అంటారు. బతికున్నన్నాళ్ళూ ఇక్కడుండి రాత్రుళ్ళు దీపం వెలిగించేవాడు, మారాజు. పాపం! చచ్చిపోయినాక ఆయన కోరికమీద ఇక్కడే పాతిపెట్టాము ఆయన్ని."

"ఆ! అనసూయా! నా అనసూయా! ఇక్కడ ఉందా?" ఒక్క పరుగున గుడిలోకి వెళ్ళాను. అంతా చీకటి.

మరి ఇందాకటి ఆ దీపం!

విసురుగా బయటకి వచ్చాను. "నేను రాను. మీరు పొండి" అని పిచ్చిగా అరుస్తూ మళ్ళీ


పాదాలలో ఆనెలు

పాదాలలో ఆనెలు, కండలు పెరిగి, వ్రేళ్ళు పొరలు పోయి పాదము నేలపై బెట్టలేక రాళ్ళు తగలిన త్రుళ్ళిపడువారు పైపూతగా వాడినచో వ్రేళ్ళతో సహా మాయంచేయుగల సంజీవి వెల పోస్టు ఖర్చులతో రు. 5—50 న. పై.

కాకోక్రకము చిత్రపటములుగలది రు. 1—50

దాంపత్య రహస్యములు రు. 3—00

తెలుగు హిందీ స్వయంశిక్ష రు. 4—50

తెలుగు ఆంగ్ల భాషాబోధిని రు. 5—00


పోస్టు ఖర్చులు ప్రత్యేకము.

ప్రభ అండ్ కో

3, మలయపెరుమాళ్ వీధి, మద్రాసు-1



మారుతి: ఫుట్ స్ప్రేయర్



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముతో రేటు కాంట్రాక్టు గలదు

ఎత్తైన చెట్లు, కాఫీ, తేయాకు పొదలు, నారింజ, ఆపిలుచెట్లు, మీదపైన చక్కగా చిమ్ముటకు అనుకూలమైనది. ఎస్టేట్లలో చిమ్ముటకు ఆదర్శమైనది.

తయారు చేయువారు:

అమెకన్ స్ప్రింగ్ & ప్రెస్సింగ్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్, మలాడ్, బొంబాయి — 64.


ఆంధ్రకు ఏజెంట్లు :

శ్రీ రామా కార్పొరేషన్

పి. బి. నెం: 31, రాజమండ్రి | పి. బి. నెం. 303, విజయవాడ—2.

SUVARNA

# ఇంటికి ఎంచిన వస్తువ




యీ రోజులలో ఆడవాళ్లు కుట్టటమే కాకుండా వాళ్ల యిళ్లలో అన్నిటికన్నా ఒక స్వ్యాయింగ్ మిషీను కొని వుంచాలని వున్నది. ఆడవాళ్లకి కుట్టడం అంటే యిష్టం ఉషాకి ధన్యవాదాలు. కొన్ని రోజులు ముందు అన్ని రకాలలో స్వ్యాయింగ్ మిషీన్లు కుట్టడంకోసం సంతోషం యింకా ఎక్కువ అయిపోయింది. ఉషా స్వ్యాయింగ్ మిషీను మీ యింట్లో ఒకటి కొని ఇంటి అందమును ఎక్కువ చేయండి.

ఆకర్షణీయమైన మా వాయిదా కొనుగోలు పద్ధతిని గురించి మీ సమీపంలో ఉన్న ఉషా డీలరును సంప్రదించండి

ఉషా కొనండి హాయిగా కుట్టండి

అమెరికా, యింగ్లండ్, పశ్చిమ జర్మనీ వదిలి 50 దేశాలలో ఆడవాళ్ళు ఉషా స్వ్యాయింగ్ మిషీన్లు పనిలో వ్యవహరిస్తారు.

ది జె ఇంజినీరింగ్ వర్క్స్ లిమిటెడ్, కలకత్తా-31

JE/S/422

మెసర్స్. ఉషా సేల్స్ ప్రైవేట్ లిమిటెడ్. 120 అర్మీనియన్ వీధి, మద్రాసు-1.
మెసర్స్ పి. ఎల్. మల్హోత్రా - 3/127-మౌంట్‌రోడ్డు థౌజండ్‌లైట్స్ మద్రాసు 6
వివరములు ఉచితంగా తెలుసుకోటానికి సమీపంలోని ఉషా విక్రేతలను కలుసుకోండి.


## ప్రియబాంధవి

లోపలికి వెళ్ళిపోయాను.

"ఎవరో పిచ్చాయిరా! పదరా పోదాము" అంటూ ఆ చీకట్లో త్వరగా మెట్లను దిగిన కొండదారిని దిగిపోయారు.

నేను బయటికి వచ్చి ఇందాకటి రాతిమీద కూర్చున్నాను. చుట్టూ గాఢాంధకారం. దూరంగా కింది లోయలోకి వాళ్ళు దిగిపోతున్న లాంతరు కాంతిలో రెండు రైళ్లు పట్టాలు. తర్వాత మళ్ళీ యథాప్రకారం చీకటి.

ఇంతలో రాత్రి పాసెంజరు చీకటిని చీల్చుకొంటూ కూతవేస్తూ ఆ పట్టాలపై పోతున్నది. అందులో దీపాలు చిన్న మిణుగురు పురుగులలాగా కనిపిస్తున్నాయి. మరుక్షణంలో రైలు మాయమయింది. మళ్ళీ చీకటి!

సరిగ్గా పదిహేనేళ్ళ క్రితం ఇలాగే నేను, అనసూయాకలిసి రైల్లో ప్రయాణం చేశాము— ఇద్దరం కాబోయే భార్యా భర్తలమని తెలియకుండా! అప్పుడే ఈ దుర్ఘటన సంభవించింది, హఠాత్తుగా విధి మమ్మల్ని విడదీసి క్షణంలో బహుదూరంగా విసిరివేసింది. మా నాన్నగారు చనిపోయిన తర్వాత ఉద్యోగంలోచేరి చాలా దేశాలు తిరిగాను. చివరికి ఈ రోజు ఇక్కడికి రెండు మైళ్ళ దూరంలో ఉన్న ఊరు వచ్చి, ఈ కొండమీదికి షికారుకు వచ్చాను. ఈ కథ విన్నాను. నా అనసూయను కలుసుకున్నాను.

తరువాత—ఏమేముంది? వెంటనే నా ఉద్యోగానికి రాజీనామా ఇచ్చాను. ఈ కొండ మీద కొంత జాగా దానం చేయించి ఒక చిన్న కుటీరం కట్టాను. రోజూ ఈ గుడిలో దీపం వెలిగించి అనసూయ ఆత్మశాంతికి ప్రార్థనలు చేస్తుంటాను. రాత్రి చాలాసేపు ఈ రాతిమీద కూర్చుని కింద లోయలో పరుగుగా వంకర టింకరగా పోయే రైళ్ళలో దీపాలు చూస్తూనే ఉంటాను. కళ్ళల్లో నీళ్ళు కమ్మి, బరువుగా నిట్టూరుస్తూ అప్రయత్నంగా ఆమెను గద్గద కంఠంతో ఎలుగెత్తి పిలుస్తాను—"అనసూయా!" అని.

హృదయవిదారకమైన ఆ హాహాక్రందన నిశ్శబ్ద నీరవ నిశీధిని చీల్చుకుంటూ కింద లోయలో ప్రతిధ్వనిస్తూ, క్రమంగా లోయనంతా నిండి, వెయ్యి గొంతులతో మారు పలుకుతుంది— "అనసూయా", "అనసూయా!", "అనసూయా!", "అనసూయా!" అని. ★